# India-EU Leaders’ Meeting (May 08, 2021)

May 06, 2021

## భారత్-ఈయూ నాయకుల సమావేశం (మే 08, 2021)

మే 06, 2021

1. యూరోపియన్ యూనియన్ (ఈయూ) కౌన్సిల్ ప్రెసిడెంట్ శ్రీ చార్లెస్ మైఖేల్ ఆహ్వానం మేరకు, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రత్యేక ఆహ్వానితునిగా 08 మే 2021న యూరోపియన్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొననున్నారు. భారత్-ఈయూ నాయకుల సమావేశాన్ని పోర్చుగల్ ప్రధాన మంత్రి శ్రీ ఆంటోనియో కోస్టా నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం యూరోపియన్ యూనియన్ కౌన్సిల్‌కు పోర్చుగల్ అధ్యక్షత వహిస్తోంది.

2. మొత్తం 27 ఈయూ సభ్య దేశాల అధిపతులు లేదా ప్రభుత్వాధినేతలతో పాటు ప్రధాన మంత్రి ఈ సమావేశంలో పాల్గొంటారు. ఈయూ+27 ఈ పద్ధతిలో గతంలో ఒక్కసారి మాత్రమే, ఈ ఏడాది మార్చిలో అమెరికా అధ్యక్షుడితో సమావేశమైంది. కోవిడ్-19 మహమ్మారి అలాగే ఆరోగ్యసంరక్షణ సహకారం; సుస్థిరమైన సమ్మిళిత వృద్ధిని పెంపొందించడం; భారత్-ఈయూ ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు పరస్పర ప్రయోజనం గల ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై కూడా నాయకులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.

3. భారత్-ఈయూ నాయకుల సమావేశం అనేది ఈయూ సభ్యదేశాల్లోని అందరు నాయకులతో చర్చించడం కోసం ఒక అసాధారణ అవకాశాన్ని అందిస్తుంది. ఇది ఒక కీలకమైన రాజకీయ మైలురాయి అలాగే 2020 జూలైలో 15వ భారత్-ఈయూ సదస్సు జరిగిన నాటి నుంచి సంబంధాల్లో నెలకొన్న జోరును మరింత పెంచేందుకు దోహదం చేయనుంది.

**న్యూఢిల్లీ**

**మే 06, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.